1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# అమ్మంటే అమ్మే

పి.వి.యస్. అచ్యుతవల్లి

గుమ్మంలో లలితని చూసి రమణమ్మ గుండె దడదడ లాడింది. శరీరంలో నరాలన్ని కుంచించుకు పోయినట్టు అయిపోయాయి. గుండెలనిండా దుఃఖం పొర్లుకువస్తూన్నా కళ్ళు మటుకు ఎండిపోయి పొడిబారి పోయినట్లు తేలకళ్ళు అయిపోయాయి. లలిత లోపలికి వచ్చింది. రమణమ్మ కేసి చూసి ఒక పెదనవ్వు నవ్వి,

"నువ్వు కూర్చో, 'లోపలికిరా' అని అనకపోయినా వచ్చి కూర్చునే హక్కు నాకున్నది. లేదనలేవుగదా!" అంది ఒక పేము కుర్చీలో కూర్చుంటూ.

"లేదనను. కాని..." అంది. రమణమ్మ చదువుతున్న పుస్తకం టీపాయ్‌మీద పడేసి, చెంగుతో కళ్ళు తుడుచుకో బోతుంటే.

"తడిమంటకు పొడినీళ్లు. అని ఎవరో ఎక్కడో అన్నట్లు జ్ఞాపకం. నీళ్లురాని కళ్ళని తుడుచుకుంటూ వుంటావు! దేనికి?" అంది లలిత.


"కళ్ళజోడు పెట్టుకుని చదువుతూంటె కనురెప్పలు బూజు బూజుగా అవుతాయి. అందుకని తుడుచుకుంటూ వుంటాను. ఇంతకీ...."

"ఎందుకు వచ్చావు అనేగా: ఎప్పుడూ వుండే అవసరమే....నా కూతురేదీ? కాలేజీ నించి రాలేదా: ఇంకా?" అంది.

"లల్లీ: ఎన్నిరోజులు నన్నిలా వేధిస్తావు చెప్పు! పావని పెద్దది అవుతుంది. దానికి మంచి కుటుంబంలో వరుని చూసి పెళ్ళి పేరంటం చేయాలనివుంది. అడుగు. అడుగుకు నీతో వాదించలేను. దాని గురించి అడగడం మానేయి. నా మనస్సు బాధపెట్టకు" అంది రమణమ్మ.

"నిజమే! నీవద్ద మంచి స్టేటస్‌తో పెరుగుతుంది అనేకదా. వేలెడంత పిల్లని నీ ఒడిలో పడేశాను. నవమాసాలు మోసి కన్నా. నా తల్లితనం నిలుపుకోలేక పోయాను. అందుకు ప్రతిక్షణం బాధపడు తున్నాను. నిన్ను నీ స్టేటస్‌నేమీ పంచి పెట్టమనలేదు. పావనిని చూడాలని వుంటుంది. నేను జన్మనిచ్చిన నా పాప చక్కగా నవనవలాడుతూ పెరుగుతూంటే ఒక్కసారి చూడాలని వుంటుంది. దానికి నేనేదో నీ నిధులన్నీ కొల్లగొట్టుకు పోతున్నట్లు బిక్కమొకం వేస్తావు. రాను రానూ నీలో స్వార్థం కరుడుగట్టుకు పోతూంది" అంది లలిత కోపంగా.

"లల్లీ: పదహారేళ్ళు కంటిపాపలా చూచుకున్నాను పావనిని. నేను కనకపోయినా నా ప్రేగు తెంచుకుని పుట్టిన భ్రాంతినే కలిగచేసింది. ఆ రోజు 'ఇది నీ కూతురే అక్కా. సమాజంలో దానికి ఒక స్థానం అంటూ వుండాలంటే నీవద్దనే నీ కూతురుగానే వుండాలి' అన్నావు. ఇప్పుడు ఇన్నేళ్ళయినాక మాటి మాటికి వచ్చి 'నా కూతురేది, నా కూతురేదీ' అంటున్నావు. నువ్వెవరవో తెలిస్తే దాని భవిష్యత్తు ఏమ



పుతుంది: నా మాట విను లల్లీ !"

"గమ్మత్తు అవుతుంది. కప్పరాజు కుమారేగా ఒక మారుమూల ఊర్లో ఒక సాధారణ కుటుంబంలోని అమ్మాయిగా వుంటున్న "పావని" అనే అమ్మాయి ప్రసిద్ధ చలనచిత్ర తార జయలత కూతురుఅని ప్రపంచానికి తెలుస్తుంది. అప్పుడు పదహారేళ్ళ పసుచాల జవ్వని అయిన కుమారి పావని పాదాల వద్ద లక్షాధికారులందరూ బిక్షుద్భులై దోసిలిపట్టి నిలబడుతారు"

"అప్పుడు?"

"అది కూడా ప్రసిద్ధ చలనచిత్ర తార అవుతుంది."

"తారని చేయడానికి పదహారేళ్ళ క్రితం అనామకంగా అనధికారంగా కన్న వేలెడంత పిల్ల, నీకు ఒద్దు అనుకుని వదిలించుకున్న పిల్లఇప్పుడుకావాల్సివచ్చిందా లల్లీ! ఇదిచాలాఅన్యాయం. రెండేళ్ళక్రితం దాకా నువ్వు ఎక్కడున్నావో ఏం చేస్తున్నావో కూడా తెలియదు. ఇన్నిరోజులు నీ కన్న తల్లి హృదయం మమత, మమకారం ఎక్కడ దాక్కున్నాయి! ఇన్ని రోజులూ నీవు ఎన్ని పాట్లు పడ్డావో ఎన్ని రకాల అభిమానాలని చంపుకున్నావో నీకే తెలియాలి. ఎందుకు ఒక నిష్కలంక జీవిని సమస్యల ఊబిలోకి దించటం! నటరాజుతో వుంటున్నావుట కదా! నువ్వేదో అతనిని పెళ్ళి పేరంటం చేసుకున్నావని కూడ సినిమా పత్రికలు వ్రాసాయి: తారని చేయాలనుకుంటూ వుంటే అతని పిల్లలనే చేయవచ్చు కదా!...."

"నేను అతనిని పెళ్ళి చేసుకున్నది, అతనికి చలన చిత్ర పరిశ్రమలోవున్న పలుకుబడిని పంచుకునేందుకే. నేను తారగా ఎదగటానికి చేయూతనిచ్చాడు. అందుకే కృతజ్ఞతగా నేను అతనికి నా భర్త అనే గౌరవం ఇచ్చాను.


సంవత్సరం క్రితం నాకు కడుపులో ట్యూమర్ మొదలయ్యింది. అప్పుడు గర్భసంచి తీసివేసారు. ఇంక నేను తల్లిని అయ్యే అవకాశం లేదు. ఈ స్టార్‌డం నిలకడ అయినది కాదు. ఇప్పుడున్న నా ఇమేజ్ చెరిగిపోకముందే నేను నా కొక ఆలంబనని ఏర్పరుచుకోవాలి. బోలెడు డబ్బు, కార్లు, మేడా సంపాదించాను. ఇది అంతా న్యాయంగా పావనికే చెందాలి. క్రితం సారి కాలేజి ఫంక్షన్‌లో పావనిని చూసాక నా అభిప్రాయం ఇంకా బలపడింది. నీ పోషణలో పావని నాజూకుగా బంగారు తీగలాగ తయారయ్యింది. నా అంత కష్టపడకుండా అది తారాపథంకు దూసుకుపోగలదు.



# జర్నలిస్టు కె. వి. సుబ్బయ్య పదవీ విరమణ

అమెరికా సమాచార శాఖలో తెలుగు ఎడిటర్‌గా జనవరి31వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన శ్రీ కె. వి. సుబ్బయ్య ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు. విద్యార్థి దశలో "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొని బళ్ళారి జెయిలులో 16 మాసాలు కారాగార వాసం చేసిన సుబ్బయ్యగారు ఆంధ్ర విద్యార్థి ఉద్యమంలో ప్రముఖ భూమిక నిర్వహించినారు.

కాలేజీలో ఆంధ్రరాష్ట కాంగ్రెసుకమిటీ ప్రచురించిన "కాంగ్రెసు సేవాదళ" అనే మాసపత్రికకు సంపాదకత్వం వహించారు. 1952లో న్యాయశాస్త్రంలో పట్టభద్రులైన తరువాత 1957 వరకు "వాహిని" వార పత్రికకు సంపాదకత్వ బాధ్యతలను నిర్వ



హించారు. అదే సమయంలో రైతు సమస్యలపై ఒక గ్రంథం రచించారు. 1956లో ఆంధ్ర రైతులతో దేశ పర్యటన చేసి "నవభారత సందర్శనం" అనే ఒక పుస్తకం వ్రాశారు.

అప్పటి తెలుగు దిన, వార పత్రికలలో వివిధ సమస్యలపై సమకాలీన రాజకీయాలపై అనేక వ్యాసాలు వ్రాశారు. కథానికలు రచించారు. "పరాజితుడు" అనే ఒక నవల ప్రచురించారు.

అమెరికా సమాచార కార్యాలయం ప్రచురించిన "అమెరికన్ రిపోర్టర్" అనే పక్ష పత్రికకు "అమెరికా వార్తా వాహిని" అనే మాస పత్రికకు సంపాదకత్వం వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా తెలుగు విభాగం ముఖ్యసంపాదకుని బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

"నటరాజ్" పిల్లలు అందంగా వుండరు. అతని భార్యకు కూడా పిల్లలు ఈ సినిమా రంగానికి దిగటం అంత ఇష్టం కాదుట. అన్ని ఆలోచించుకున్నాకే పావనిని తీసుకువెళ్ళదామనుకుంటున్నాను."

"ఇన్నాళ్ళు నా కన్న కూతురులాగ పెంచుకున్నాను. ఇంక రేపోమాపో పెళ్ళి పేరంటం చేసి అత్తవారింటికి పంపుదామనుకుంటున్నాను. ఈ సమయంలో నువ్వు వచ్చావు. నీ రాక పోకలకే. బాధ పడుతూంటే ఉరమని పిడుగులాగ పిల్లని కూడ తీసుకుపోతానంటున్నావు. ఒక తల్లి, ఒక తండ్రి. అనే భావంతో పెరిగింది పావని. నీ వద్దకు వస్తే...."

"నేను తల్లిని అని సగర్వంగా చెప్పుకోగలను."

"కాని నాటకాలలో హార్మోనిస్టుగానే బ్రతుకుతూన్న శంకరయ్యని పావని తండ్రిగా చెప్పగలవా! అతను ఒప్పుకుంటాడా! లేక నటరాజుని తండ్రి అని చెప్పగలవా "

"శంకరయ్య ముసలాడు అయిపోయేడు. నేనే నెలకి నాలుగు వందల రూపాయలు పంపుతున్నాను. ఇల్లంతా దరిద్రం ఓడుతూ వుంటుంది. భార్యకి పక్షవాతం వచ్చిందట. పెదపిల్ల నాటకాలలో వేస్తూందిట, చిన్న వేషాలు. ఏవో!"

"కృతజ్ఞత అనేపదానికి నీకు అర్థం తెలియదు అనుకుంటాను. శంకరయ్య పిల్లల్లో ఎవరినైనా నీచేయి అసరాతో పైకి తీసుకు రావచ్చునుగా! పావని ఎందుకు నీకు?"

"శంకరయ్యకు వున్న డజను మంది పిల్లల్లో ఒక్కరికీ పావనికున్న స్పార్క్ లేదు. ఎంత తోసినా వాళ్ళు పైకిరారు. కృతజ్ఞత అంటూ వుండబట్టే అతనికి. ఆర్థికంగా సాయపడుతున్నాను. నేను వాళ్ళింటికి వెళ్ళినా ఇరవయి సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనే తోడి తోడి. చెప్పిదెప్పిసంతృప్తిపడుతుందిఅతనిఇల్లాలు. పక్షవాతంతో మంచాన్న బడ్డా తను పతివ్రత తనమేగొప్ప అనుకుంటూవుంటుంది. శంకరయ్య గోచి పాత సంపాదనతో వాళ్ళకి నాలుగు వేళ్ళు కాదు. ఒక్క వ్రేలు కూడా నోటికి పోవడం కష్టం. అని ఆ జంతు సమానురాలికి తెలియదు."

"పోనీ అతని భార్య జోలి నీకెందుకు! నీకునాటకాల వాళ్ళతో పరిచయాలుచేసినీకు నటనలో ఓనమాలుదిద్దించి గాలికిఊగే గడ్డిపోచని ఒకస్వయంభూగాతీర్చిన గురువుగానైనా శంకరయ్యని నీ వద్ద ఉంచుకుని ఏ పి.ఎ.గానోఉపాధి కల్పించవచ్చునుకదా! దానధర్మం క్రింద నెలకి భత్యం ఇవ్వటమేమిటి!"

"మగవాళ్ళ అసూయ నీకు తెలియదు. నేను దూరంనుంచి పంపే ఆ రూపాయలు వాళ్ళు అపురూపంగా అనుకుంటున్నారు. అవసరాలు తీర్చుకుంటున్నారు. అదే నేను వాళ్ళకి ఇంటిలో నీడ ఇచ్చి చేరదీశానంటే ఈ ఐశ్వర్యం అంతా జుర్రుకోవాలని చూస్తారు. ఇదంతా వాళ్ళకి హక్కు భుక్తమైనట్లు భావిస్తారు. తమ సొమ్ముతో నేను పెద్దదాన్ని అయినట్లు భావిస్తారు. నేను ఎల్లాంటి అగావు మనుషులతో నెగ్గుకు వచ్చానో నీకేం తెలుసును!" అంది లలిత!

"పోనీ అదంతా నీ ఇష్టం. కాని పావనిని ముటుకు కోరకు. నీవిలా పదే పదే ఇంటిచుట్టూ తిరిగావంటే దానికి సినిమా గ్లామరు పట్టుకుని వదల్దు. వయస్సులో వున్న పిల్లలు ప్రలోభాలకి ఇట్టె లొంగిపోతారు. నా సంసారం గుట్టురట్టు చేయకు. పావనిని నా కూతురుగానే పెంచుకున్నాను. మూడునెలలయినా నిండకుండా నా ఒడి చేరింది. దానికి వెనకాతల ఒక సినిమా కథ వున్నదని తెలియదు. మమ్మల్ని వదిలేయి. నీకు పుణ్యం వుంటుంది" అంది దీనంగా.

దూరంగా బస్సు ఆగినచప్పుడు విన్పించింది. ఆడపిల్లల కబుర్లుదగ్గరవుతున్నాయి.

"లల్లీ క్షమించు: పావని ముందు నీ మనస్సు విప్పకు! నా గుండె కోసెయ్యకు! పిల్లది వస్తున్నది. కాఫీ టిఫెన్లు తయారు చేస్తాను...."అంటూ కళ్ళు మరో మారు తుడుచుకుని వంటింటికేసి నడిచింది రమణమ్మ. లలిత అక్కడున్న మాగజైన్ చూస్తున్నదే కాని కళ్ళన్నీ వీధి గుమ్మం వైపేవున్నాయి. పుస్తకాల బేగ్‌భుజాన్న వ్రేలాడేసుకుని పావనివచ్చింది. మోకాళ్ళ క్రిందకు జారిన నీలం రంగు స్కర్టు, తెల్లటి కాలర్ చొక్కా, గుండెల దగ్గిర పెన్ను కాప్ కనపడుతూంది. వస్తూనే హాలు ప్రక్కగా వున్న తన గదిలోనికి వెళ్ళిపోయింది. యూనిఫారమ్ మార్చుకుని. ఆకుపచ్చ సిల్కు పరికిణీ అరిటాకు రంగు జార్జెటు వోణీ వేసుకుంది. తల ఒకసారి దువ్వుకుని మొదలుకు బిగుతుగా రబ్బరు బాండు బిగించింది. పెరట్లోకి వెళ్ళి ముఖం చల్లని నీళ్ళతో కడుగుకొని చిన్ని టర్కిష్ తువ్వాలుతో తుడుచుకొంటూ వంటింట్లోకి వెళ్ళి.

"అమ్మా! ఆవిడ మళ్ళీ వచ్చిందెందుకు?" అంది నింపాదిగా.

"ష్; మాట్లాడకు పద" అంది రమణమ్మ. కాఫీ. మిరపకాయబజ్జీలు ప్లేటుల్లో పెట్టుకుని వచ్చారు తల్లీ కూతుళ్ళిద్దరూ.

"నా ఇష్టాన్ని ఏమాత్రం మర్చిపోలేదు నువ్వు!" నవ్వుతూనే బజ్జీలప్లేటు తీసుకుంది లలిత. పావని, లలితని శ్రద్ధగా చూస్తూ బజ్జీ కొరుకుతూంది.

"ఏం చదువుతావు? ఇంటరు అయినాక" అంది: లలిత.

"అవ్వాలికదా:" అంది పావని.

"అసలు యాంబిషన్ ఏమిటి:" అంది. లలిత.

"ప్చ్! నేను పెద్ద క్లవర్ స్టూడెంట్‌ని కాను. రమారమి మార్కులతో పాసవుతాను. అంచేత డాక్టరుని అవుతాననీ. యాక్టరుని అవుతాననీ యాంబిషన్ పెట్టుకోలేదు."

"డొనేషన్ కట్టి చదువుకో వచ్చు కదా!" అంది లలిత.

"ఏమోనండీ! ఎల్లాగయినా అదే కోర్సు చదవాలి అన్నపట్టుదల నాకు లేదు. మామూలుగా గ్రాడ్యుయేషన్ చేయగలిగితే అదే చాలున్న".

"సంగీతం నేర్చుకుంటున్నావా?"

"కూని రాగాలు తీస్తాను కాని సంగీతం నేర్చుకుని సంగీత సామ్రాజ్ఞిని అవ్వాలన్నంత తపన లేదు."

"నాట్యం, చిత్ర లేఖన...."

"అల్లాంటి కళలన్నీ సామాన్యులకేమి వస్తాయండీ".

"సామాన్యులే మాన్యులవుతారు. మనకి వస్తాయంటె వస్తాయి. ఎందుకురావు? నీలో నేర్చుకోవాలనే తపన వుండాలి. అమ్మాయిని మరీ ఇంత డల్‌గా తయారు చేసారేమిటి అక్కా!" అంది లలిత. రమణమ్మ ఏమీ అనలేదు. మవునంగా కాఫీ పాట్‌లోది కప్పుల్లోకి వంపి లలితకు పావనికి చెరివక కప్పు ఇచ్చి. తనూ ఒక కప్పు తీసుకుంది.

"మీ పరీక్షలు రెండు నెలలు వున్నాయి కదా! శ్రద్ధగా చదువుకో! పరీక్షలు అవగానే నాతోరా! సెలవల్లో సరదాగా గడుపుదాము. ఈ వయస్సులో అది చేయాలి, ఇది చేయాలి అంటూ ఉరకలువేస్తూ గెంతులు వేస్తూ వుండాలి. నేను క్లవర్‌ని కాను. క్లవర్‌నికాను అంటూ కూర్చుంటె అల్లాగే వుంటారు. యాంబిషన్‌లేదు. అనుకోవటం గొప్పకాదు. ఒక యాంబిషన్ ఏర్పరచుకుని దానిని సాధించుకు రావటానికి కృషి చేయగలగటమే జీవితానికి ఒరవడి కావాలి" అంది లలిత. పావని మాట్లాడలేదు. రంగు రంగుల పేపర్ వెయిట్ చేతిలో పెట్టుకుని తిప్పి తిప్పి చూస్తూంది అంతే.

"ఏప్రియల్‌లో పరీక్షలు కాగానే నాతో తీసుకు వెడతాను పావనిని. మళ్ళీ నువ్వేమీ అడ్డు పుల్లలు వేయకు" అంది లలిత. వెళ్ళటానికి లేస్తూ. రమణమ్మ మాట్లాడలేదు. పావని లేచి కుంకుమ భరిణ తెచ్చి తాను బొట్టుపెట్టుకుని లలితకు రమణమ్మకు బొట్టు పెట్టింది.

"సత్సంప్రదాయం పాటించుతూంది పావని:" అంది లలిత. రమణమ్మ మాట్లాడలేదు. లలిత వెళ్ళిపోయింది. రాత్రి భోజనాలు అయినాక పావని తన గదిలోనికివెళ్ళి చదువుకుంటూ కూర్చుంది. వెంకటరంగం బాగా రాత్రి అయితేనే కాని ఇంటికి రాడు. క్లబ్‌లో స్నేహితులతో బాతాఖానీ కబుర్లు. కులాసాగా పేకాడుకుంటూనో పది పదకొండు గంటల దాకా గడిపేస్తాడు: అల్లా అని వ్యసనపరుడుకాడు. పెద్దలు ఇచ్చిన పిత్రార్జితాన్ని ఖర్చుచేయకుండా వున్నదీ వున్నట్లు వుంచాడు. రమణమ్మకి, వెంకటరంగానికి ఏ విషయంలోనూ భేదాభిప్రాయాలులేవు. తన మనస్సు బాగా అతలాకుతలం అయిపోతేనే తప్ప భర్తవద్ద ఏ విషయానైనా నోరువిప్పి చెప్పుకోదు. అది వెంకటరంగానికి తెలుసును. లాయరుగా ఆ చిన్న పట్టణంలో గౌరవనీయుడుగా పేరు సంపాదించుకున్నాడు ఆయన.

"లలిత వచ్చి వెళ్ళింది." అంది భర్త



Chhaya/PP/415

## శ్రీ విమలానంద భారతి నిర్యాణం

తమిళనాడు తిరునల్వేలి జిల్లా తెంకాశికి సమీపంలో కుర్తాళం ఉంది. అక్కడి సిద్ధేశ్వరీ పీఠానికి అధిపతులుగా ఆంధ్ర ప్రాంతంవారే నియమితులవుతుండడం విశిష్ట సంప్రదాయం.

ఈ సంప్రదాయాన్ని అనుసరించి ఈ పీఠానికి ఆధిపత్యం వహించిన శ్రీ విమలానంద భారతీస్వామి-2 జనవరి 25వ తేదీన విజయవాడలో సిద్ధిపొందారు.



పూర్వాశ్రమంలో ఆయన పేరు శ్రీ వల్లూరి వేంకటేశ్వరులు. ఆయన 1910లో గుంటూరు జిల్లా వల్లూరులో జన్మించారు.

హైదరాబాద్‌లో చాలాకాలం హైకోర్టు న్యాయవాదిగా వున్నారు. 1976లో సన్యాసాశ్రమం స్వీకరించి శ్రీ విమలానంద భారతీస్వామి అయ్యారు. ఎందరికో ఆధ్యాత్మిక విద్యాభిక్షపెట్టారు. ఎన్నో గ్రంథాలు రచించారు.

గత పదకొండు నెలలుగా విజయవాడలోని దత్తాత్రేయాశ్రమంలో మకాం చేసి జిజ్ఞాసువులకు జ్ఞానబోధచేస్తూ ఉత్తరాయణ పుణ్యకాలంలో ఇహలోక యాత్ర చాలించారాయన.

---

భోజనం అయినాక తాంబూలం ఇస్తూను. నలభయి ఏళ్ళుదాటిన రమణమ్మ, వెంకటరంగం దంపతులు కొత్తవాళ్ళల్లానే తీరిగ్గా తాంబూలం వేసుకుంటూ, మంచి చెడ్డా మాట్లాడుకుంటూ కూర్చుంటారు. చాలా రాత్రి వరకూనూ. రమణమ్మ పచ్చని పసిమిచాయలో మిసమిసలాడుతూవుంటుంది.

"ఆ మధ్యనే వచ్చి వెళ్ళిందన్నావు?"

"అవును. అప్పుడు చూడాలని వుంది. అని చెప్పివచ్చింది."

"ఇప్పుడు?"

"అమ్మాయిని తనకిచ్చేయాలట. పెద్దస్టారుని చేసేస్తుందట. తను బోల్డు ఆస్తి సంపాదించిందట. అంచేత తను కన్న కూతుర్ని తన వారసురాలిగా నిలబెట్టాల్సిన బాధ్యత తనది అంటూంది."

"ఆస్తి సంపాదించిందికనుక వారసురాలు కావలసి వచ్చిందా! ఇన్ని రోజులు తన కష్టసుఖాలకి వారసురాలు అక్కరలేక పోయిందా!"

"ఏమో మరి!"

"ఇంక నాలుగు సంవత్సరాలు ఆగమను పావనికి మైనారిటీ తీరగానే అంతా చెప్పివేద్దాము. తనకి ఏ తల్లి కావాలంటే ఆ తల్లి వద్దనే వుండవచ్చును. ఇంకా చిన్నపిల్ల కదా అది!"

"అన్నిరోజులు ఆగేట్టులేదు.

రెండేళ్ళ క్రితం నటరాజు అని ఒక ప్రఖ్యాత దర్శకుడ్ని పెళ్ళి చేసుకుంది. అటు శంకయ్య కుటుంబం దరిద్రబాధతో సతమతమయి పోతున్నారుట.

వాళ్ళకి నెలకింత అని పంపుతూందిట. శంకరయ్య పెద్ద కూతురు నాటకాలు వేస్తుందిట: ఆ పిల్లనయిన పైకి తేవచ్చు కదా? పావనిమీద పడ్డాయి. దాని కళ్ళు. సెలవల్లో తన వద్దకు వచ్చి వుండమని చియర్‌పుల్‌గా జీవించటం నేర్చుకోమని అమ్మాయికి సలహా ఇచ్చింది. మన పెంపకంలో అమ్మాయి వయస్సుకి తగ్గ హుషారుతో పెరగటం లేదని డల్‌గా ఎయిమ్‌లెస్‌గా బ్రతకటానికి అలవాటు పడిపోతూందనీ బోలెడు సానుభూతి పావని మీద కురిపించింది."

"అమ్మాయేమన్నది?"

"అదేమీ మాట్లాడలేదు లెండి. కాని ఎప్పుడో ఒకప్పుడు మళ్ళి వచ్చి నేనే నిన్ను కన్నతల్లిని. అని బాంబు పేలుస్తుందని భయంగా వుంది" రమణమ్మ వెంకటరంగయ్య గుండెలకి తల ఆన్చి కళ్ళు మూసుకుంది. ఆమె గుండె ఎగసి పడింది

"ఎక్కడ ఎవరికి ఏది ప్రాప్తమో. అది అంత వరకే ప్రాప్తిస్తుంది. మనం ఎంత ఉబలాట పడినా మనది కానిది ఏదీ మన వద్ద వుండదు. బాధపడకు" భుజంమీద చేయి వేసి రాస్తూ అన్నాడు. మగవాళ్ళకు దేని గురించయినా ఎక్కువగా ఆలోచించి బాధ పడటం అలవాటు వుండదు. రమణమ్మ, ఆ పిల్ల 'ఒక అమ్మ కన్నపిల్ల' అన్నమాటే మరచిపోయింది. తనపిల్లే అనుకుంది. ఆ పిల్లని గుండెలకి హత్తుకుని ముద్దాడుతూంటె శరీరం అంతా జల్లుజల్లు మంటూ పరవశించి పోయేది. "అమ్మ, అమ్మ" అంటూ చిరుపాదాలతో తనచుట్టూ తిరుగుతూంటె తన గొడ్రాలి తనం మరిచి పోయేది. అటు తన పుట్టింటి అక్కచెల్లెళ్ళకి అన్నతమ్ముళ్ళకి బోలెడు సంతు వుంది. ఇటు మెట్టినింట అతని అన్నాతమ్ముళ్ళకి, అక్కాచెల్లెళ్ళకి బోలెడుమంది పిల్లాజల్లా వున్నారు. ఎవర్నయినా కళ్ళు కద్దుకుని తమకు పెంపు ఇస్తారు. తాము అడగాలేకాని. ఈ లలిత కూతురే తనకెందుకు కావాల్సివచ్చింది. ఇన్ని తిప్పలు పడటానికి కాకపోతే!" ఆ రోజు బాగా జ్ఞాపకం. చాలా రాత్ర యి పో యి ం ది. మబ్బుగా, వానగా, చలిగా వుంది. తన భర్త వూరిలో లేడు. లలిత వొచ్చింది. తను అమితంగా ఆశ్చర్యపోయింది.

"ఎక్కడిన్నించే ఇంత రాత్రప్పుడు వంటరిగా వచ్చేశావు" అడిగింది.

"సామర్లకోటలో డ్రామా వుంది. అనుకొని వెళ్ళాము. ఈరోజు కాన్సిల్ చేసుకున్నారట: వాన్ పాడయిపోయిందిదారిలో" అంది బట్టలు మార్చుకుని రమణమ్మ చేసి ఇచ్చిన వేడి వేడి టీ అర్ధగంట కూర్చుని త్రాగింది చప్పరిస్తూనూ.

"నీకీ నాటకాలపిచ్చి ఏమిటే శుభ్రంగా చదువుకొని ఏదయినా ఉద్యోగం చేసుకోవచ్చునుకదా! అర్ధరాత్రి అపరాత్రి మగ ఆడ భేదం లేకుండా ఈ....."

"తిరుగుళ్ళు ఏమిటి అంటావు అంతే కదా! రమణా నిన్ను అక్కా అని పిలవాలని వుండే పిలవనా!" అంది ఎందుచేతనో.

"ఎల్లా పిలవాలని వుంటే అల్లానే పిలు! దానికేం?"

"చదువుకోమంటావు. ఇంట్లో కూర్చోమంటావు. అన్నయ్యల సంసారం చూస్తూంటే సంసారం ఝుం ఝూటం ఈ జన్మకి వద్దు అన్పించుతుంది. వదినలు చిన్న రిబ్బను ముక్క కోసం వాచిపోయి చూస్తారు. ఇంకా ఆ వాతావరణంలో నాకు చదువుకోవటం ఎల్లాకుదురుతుంది! భగభంతుడు ఈ మాత్రం కనుముక్కుతీరు ఇచ్చాడుకాబట్టి నాటకాలకైనా పనికి వస్తున్నాను లేకపోతే అర్ధకి పావలాకీ............

"లలీ! అంతలా మాట్లాడకు. నేను

# శేషేంద్రజాలం

ఆకాశం సూర్యుడి దేవాలయం
లోకం చరాచర వస్తువుల గ్రంథా
లయం

## ప్రాతః స్మరణీయం

చెట్లు
చేతుల్లో పూలు పుచ్చుకుని నుల్చొ
నున్న భక్తసమూహం
నేను ఆలోచనలో మునిగి ఉన్న
జలాశయం.
—శేషేంద్ర

లేనూ నీకెంత సాయం చేయమన్నా చేస్తాను. మా బావగారి అబ్బాయి. ఇన్స్పెక్టర్‌గా వర్కు చేస్తున్నాడు. భార్య పోయింది. ఇద్దరు చిన్నపిల్లలున్నారు. అతనికి నిన్ను అడుగుదామనుకుంటున్నాను. పెళ్ళి పేరంటం చేసుకుని స్థిరపడు తల్లీ!"

"నన్నెవరు పెళ్ళి చేసుకుంటారు అక్కా. నీకేమన్నా పిచ్చిపట్టిందా! నాటకాల దానిని పెళ్ళి చేసుకునే కళా హృదయులు ఈ మగ వాళ్ళల్లో వుంటారా. కావలిసివస్తే మోజువుంటే వుంచుకుంటామంటారు, లేకపోతే రేటు అడుగుతారు. ఆ ప్రశంస మనకివద్దు. వస్తే ఇందులోనే పైకి వస్తాను. ఈ రంగంలోనే "ఫలాన" అనే పేరు సంపాదించుకుంటాను. లేకపోతే ఇల్లానే రాలిపోతాను. పూచిన ప్రతి పువ్వు భగవంతుని పాదాల ముందుకు చేరలేదు."అంది లలిత.


"అందరూ నిన్నూ శంకరయ్యని కలిపి అనుకుంటున్నారు. పోనీ అతనినైనా పెళ్ళిచేసుకోమని అడగ కూడదా?"

"నలభయి ఏళ్ళు అతనికి. భార్యా నలుగురు పిల్లలూ వున్నారు. పెళ్ళి ఎల్లా చేసుకొంటాడు? ఎప్పుడయినా ఇద్దరికీ అవసరం అనిపించినప్పుడు...."

"ఛీ ఛీ. మరీ అంతలా...."

"అన్నట్లు మర్చిపోయాను.నా కిప్పుడు నాలుగో నెల. ఈసారెందుకో అబార్షన్ మర్చిపోయానే? కడుపులో ఒక బుల్లిప్రాణి పెరగనిస్తే? ఆ థ్రిల్ ఎల్లాగ వుంటుందో అనుభవించాలనిపించింది. పాపో బాబో కలగుతారనుకో నువ్వు తీసుకుంటావా! లేకపోయినా ఇబ్బంది లేదు. అనాధ శరణాలయాలు బోలెడు వున్నాయి. ఏదో ఏర్పాటు చేస్తాను" అంది లలిత. పెళ్ళయి పదేళ్ళయినా తమకి సంతులేదు. ఇది తన కోసమేఅన్పించింది రమణమ్మకి. "నిజంగా ఇచ్చేస్తావా? ఉత్తినే అంటావు కాని...."

"ఇయ్యకపోతే నేను పెంచగలనను కుంటున్నావా! వేళకి పాలూ నీళ్ళూ అమర్చటం నాకెలా కుదురుతుంది. ఎప్పుడూ 'దానికి అమ్మ'నంటూ రానేరాను. ఒట్టు. రమణా!" అంది రమణమ్మ చేత్తిలో చేయి వేస్తూ. నులివెచ్చని లలిత చేయిని అల్లానే తన చేతుల్లో పుచ్చుకొని కూర్చుండిపోయింది. ఆ రోజు తను! తల్లి కాలేని తనని తల్లిని చేస్తానంటున్న లలిత పట్ల అమితమయిన జాలి, సానుభూతీ కలిగింది. చిన్నప్పుడంతా కలిసిమెలిసి ఆడేవపాడేరు చదువు సంధ్యలు నేర్చేరు. పేదతనం లలితని ఈ మార్గంలోనికి త్రోసిందా? లేదు. దాని అక్కలు ఏ రెండో పెళ్ళివాడినో కట్టుకుని కలో అంబలో త్రాగి బ్రతుకుతున్నారు.సుఖంగా గుట్టుగా సంసారాలు చేసుకుంటున్నారు. మరి దీనికి ఈ స్వేఛ్చా ప్రియత్వం. ఎల్లా అబ్బిందో! ఒక అమ్మ కడుపున పుట్టినా పెరిగిన కొద్దీ ఎవరి భావాలు వాళ్ళకి ఏర్పడతాయికాబోలు. [illegible]



గుండెలమీద వ్రాలిపోయి ఇదంతా మననం చేసుకున్నది. లలిత పట్టిన పట్టు విడవదు. పావనిని తనకి దక్కనీయదు. అనుకుంటే శరీరం గాలిలో తేలిపోతూంది. వెలవలు వస్తున్నాయి. అవి దగ్గరపుతున్న కొద్దీ రమణమ్మ మనస్సు మథన పడసాగింది. లలిత వస్తుంది తన కూతుర్ని తీసుకు పోతుంది! తను పదహారేళ్ళ తర్వాత మళ్ళీ ఏకాకిగా మిగిలిపోతుంది. గోడ్రాలి ముద్ర తిరిగి తన నుదుట శాశ్వతంగా ముద్రించి వుంటుంది. రమణమ్మకి అన్నం సయించటంలేదు. రోజురోజుకీ ఎండుకు పోతున్నది.

"అమ్మా! వంట్లో బాగుండటం లేదు నీకు. డాక్టరుకు చూపించుకో అమ్మా!" అంది పావని.

"ఏం లేదులే పావనీ" అంది. భార్య బెంగ చూసి వెంకటరంగయ్యకూడా బాధ పడ్డాడు. పావని బయటకు వెళ్ళినప్పుడు.

"పిచ్చీ! గుండె దిటవు చేసుకో. మనది కాని వస్తువుకు మనం ఆశపడకూడదు. ఋణానుబంధ రూపేణ పశుపత్ని సుతాలయా అంటారు. నీకు తెలియదా?" అని ఓదార్చేవాడు. రమణమ్మ రోజూ పావనిని అడిగి ఆపిల్ల ఏమిచేయమంటే అదే వండి పెట్టేది. నాలుగు రోజులయినా కాకుండానే పాలు శనగపిండితో నలుగు పెట్టి తలంటు పోసేది. బారెడు జడ వదులు వదులుగా వేసి సాంబ్రాణి పొగ వేసేది. చేతులనిండా రక రకాల చుక్కలతో గోరింట పెట్టింది. రోజూ పట్టు పరికిణీలు జాకెట్టు వోణీలు వేసుకొమ్మనేది. పావనికి 'తల్లి మనస్సేదో బాధపడుతోంది' అనిపించింది. రోజూ తనని అలంకరించటం. చిన్న పిల్లకిలా కొసరి కొసరి తినిపించటం. కాటుక రేక తీర్చటం. మెట్టు పెట్టటం కూడా తనే స్వయంగా చేస్తోంది. కొత్త బట్టలు మాపుకోనిచ్చేదికాదు. అన్నీ దాచుకొనేది. అట్లాంటిది రోజూ పట్టు పరికిణీలు కట్టేసుకో మంటోంది. రమణమ్మ కోవెలకి వెళ్ళింది, పక్క ఇంటి పరాలమ్మతో. తండ్రి ఒక్కరూ ఏవో లా పుస్తకాలు తిరగేస్తూ తన రూంలో కూర్చుండగా నెమ్మదిగా దగ్గిరికి వెళ్ళింది. తల్లివద్దవున్న చనువు తండ్రి వద్దలేదు. భయం, గౌరవం ఆ పిల్లకు ఆయనంటే! తననిచూసి బెదిరే పిల్ల తన గదికే వచ్చిం దేమిటా అన్నట్లు చూసారు ఆయన.

"నాన్నా. అమ్మ సంగతి మీరు గమనించటంలేదు. రోజురోజుకి చిక్కిపోతున్నది. ఏదో దిగులు పట్టుకుంది. నేను పెద్దదాన్నయినాను. పెళ్ళిచేస్తే అత్తవారింటికి

# పేదకొంప

ఈ విశ్వమనే ఇంటియొక్క పై కప్పు
ఎన్నాళ్ళ క్రితం వేయబడిందో గాని
ఉభయ సానువుల ఆనకట్టల పైనుండి
ఉప్పొంగిన వెలుతురు వరదలు—
అతివృష్టి అనావృష్టులుగా కురిసే
ఎడతెగని వెన్నెల వానలు—
ముంచివేయడమే కాకుండా
అక్కడక్కడా ఏర్పడిన అసంఖ్యాక
రంధ్రాల్లాంటి తారల నుంచి
జారిపడిన సన్నని కాంతిధారలు
మరొక్కత్తుకు నోచుకోని
నిరుపేదవాని పాడుకొంపలాంటి
ఈ ఇంట్లోనే కాపురముంటున్నాయి.

—పైల క్రిష్ణారావు

వెళ్ళిపోతాననే బెంగ కాబోలు. మనింట్లో వుండే అబ్బాయినే వెతకండి. అమ్మని వదిలి నేనూ వెళ్ళలేను. అమ్మని చూస్తూంటే నాకు ఎంతో బెంగగావుంది. సగానికి సగం తీసిపోయింది." అంది నెమ్మదిగా

"నిజంగా అమ్మని వదిలి వెళ్ళలేవా అమ్మలూ" అన్నారు నిదానంగా.

"అమ్మ బెంగపెట్టుకుంటుంది నాన్నగారూ! అమ్మలేకుండా నేను ఎక్కడికీ వెళ్ళను!" అంది దృఢంగా, అదే తన నిశ్చయమన్నట్లుగా.

"అదే తనతో చెప్పుతల్లీ!" అన్నారు.

"అల్లాగే నాన్నగారూ! లలిత ఆంటీ మద్రాసు రమ్మన్నారు. నెలవల్లా తనేవచ్చి తీసుకువెళ్ళతానన్నారు. కాని నాకు అక్కడకువెళ్ళడం సుతరామూ ఇష్టంలేదు."

"ఎందుకు ఇష్టంలేదు అమ్మలూ!"

"ఆవిడ..........."

"ఏమిటి?"

"ఎవరో నాకు తెలుసును నాన్నగారూ!" తలదించుకుని అంది నెమ్మదిగా.

"అల్లాగా!.... అయితే?"

"తనే నన్ను కన్నతల్లి అనీ. నేను తనవద్దకు వచ్చేస్తే పెద్ద సినిమాయాక్ట్రెస్‌ని చేసేస్తానని లలితా ఆంటీ జాబు వ్రాసింది నా కాలేజీకి!"

"మరి...."

"నన్ను ఆమే కన్నా కనకపోయినా. ఆమె ఎవరో ఒక అపరిచితురాలిగానే నాకు అనిపించుతుంది. అమ్మ అంటే నాకు ఈ అమ్మముఖమే మనస్సులో ప్రతిబింబిస్తుంది. సినిమాలలో లాగ ఒకరోజు కని వదిలేసిన పెంచలేని తల్లిని పట్టుకుని "అమ్మా అమ్మా" అంటూ కౌగలించుకోలేను. అమ్మంటే నాకు ఈమే అమ్మ. వేరే అమ్మ వద్దు. ఒకవేళ మళ్ళీ జన్మ అంటూ వుంటే ఇల్లాంటి అమ్మ కడుపునే పుట్టాలని వేయి దేవుళ్ళని కోరుకుంటాను. నాన్నగారూ! ఈ విషయం నాకు తెలిసినట్లు మీరు అమ్మతో అనకండి. అమ్మ బెంగ పెట్టుకుని........"

"తల్లీ పావనీ.. "అంటూ, ఎప్పట్నించి నిలుచుని వున్నదో రమణమ్మ సుడిగాలిలా వచ్చి చేతుల్తో చుట్టేసి గుండెలకి హత్తుకుని ముద్దుల వర్షం కురిపించేసింది పావనిని.

"పిచ్చిదానా! నీసొత్తు నీదేఅయిందిమనది అయినదానిని ఎవరూ ఎత్తుకుపోలేరు. మనది కానిదానిని ఎంత బాధపడినా నిలుపుకోలేము" అన్నారు. కన్నులు చెమరించాయి ఆయనకి కూడా. "నేను వెళ్ళను అమ్మం టెసువ్వేనమ్మా! నా అమ్మవి!" అంది తల్లిని పెనవేసుకుపోతూ పావని.

